VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203 A

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 15 సెప్టెంబరు 1962 • శనివారం | సంచిక 160

తంతితపాలాశాఖకు రు.20 కోట్లు అప్పు

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

(పసంద బ్యాంకికి అనుబంధించబడివున్న) అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ భారతదేశానికి 42 మిలియన్ డాలర్ల (20 కోట్ల రూపాయలు) అప్పు ఇవ్వ నిర్ణయించినది. నెహెక్కడ అధికారపూర్వకంగా చెప్పడి అయ్యింది.

ఈ అప్పును తంతి తపాలా శాఖవారు వినియోగించుకొని, తమకు కావలసిన రకరాలను విదేశాలలో కొనుక్కుంటారు.

ఉమ్మడిమార్కెట్ సమస్యపై బ్రిటన్‌లో ఎన్నికలు అనివార్యమా?

టెలివిజన్ ప్రసంగం చేస్తూ బ్రిటిష్ ప్రతిపక్ష నాయకుడు గైట్‌స్కెల్ డిమాండు

కామన్వెల్తు దేశాలకు నిర్దిష్టహామీలు లేని ఎట్టి నిర్ణయమూ కూడదని హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 13

లేబర్‌పార్టీకి, కామన్వెల్తు దేశాలకు అంగీకార యోగ్యంకాని షరతులపై బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటన్‌ను గనుక యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చేర్చడానికి నిర్ణయించుకున్న పక్షంలో ఈ ఉమ్మడి మార్కెట్ సమస్యపై దేశంలో జనరల్ ఎన్నికలు జరగాల్సిందేనని బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు గైట్‌స్కెల్ నేబిర్రాత్రి ఒక టెలివిజన్ ప్రసంగంలో డిమాండ్ చేశారు.

ఈ ఎన్నికలు, ప్రస్తుత మనతులపై బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరడమా లేదా అన్న ప్రాంతంపై జరగాల్సి వుంటుందని గైట్‌స్కెల్ అన్నారు.

ఈ విధంగా ఉమ్మడి మార్కెటులో చేరడంద్వారా కామన్వెల్తును బలిపెట్టాల్సిందేనా అన్నదే సమస్య అని ఆయన చెప్పారు

బ్రిటన్ తరఫున ఉమ్మడిమార్కెట్ సమస్యపై సంప్రతింపులు జరిపే బాధ్యత బ్రస్సెల్స్‌కుపోయి, "ఉమ్మడి మార్కెట్‌లో చేరడంవల్ల ఘోరమైన కడగండ్లు వుంటున్న వర్తకవిభాగాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేసుకోవాల్సి వస్తోంది. యూరప్‌కోసమని కామన్వెల్తులోని మా మిత్రదేశాలకు వ్యతిరేకంగా వివక్ష ప్రదర్శించాలని మీరు మమ్మల్ని అడుగుతున్నారు. ఇందుకు ఇష్టంగా మీరు మా కేమి యిస్తారు? హామీలు తప్ప అన్యథా ఏమీ లేదు" అని చెప్పవలసిందిగా గైట్‌స్కెల్ కోరారు.

బ్రిటన్ ఉమ్మడిమార్కెట్‌లో చేరడానికి నిశ్చయించుకునే ముందు న్యూజిలాండ్, భారతదేశాలకు నిర్దిష్టమైన హామీలు, ప్రత్యేక ఏర్పాట్లూ చేయాలని గైట్‌స్కెల్ అన్నారు.

కామన్వెల్తు నాయకులతో మాక్మిలన్ సంభాషణలు

లండన్, సెప్టెంబరు 13

బ్రిటన్ యూరప్ ఉమ్మడిమార్కెట్టులో చేరినట్లయితే తమ దేశాల వర్తకానికి ఏర్పడే ప్రతిబంధకాలను గూర్చి కామన్వెల్తు నాయకులలో ఏర్పడ్డ భయాందోళనలను తొలగించేందుకు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు ప్రయత్నాలు ప్రారంభించారు.

ఇందుకోసం మాక్మిలన్ నేడు కామన్వెల్తు దేశాల ప్రధానమంత్రులతో వ్యక్తిగతంగా ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపేందుకని మాస్కోబయో థ్రవ్వానికి వెళ్ళారు. ఈలోగా కామన్వెల్తు సభ్యదేశాలన్నిటినీ పరిశీలించే బ్రిటిష్ మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించేందుకు ఉపప్రధాని బట్లర్‌ను నియమించారు మాక్మిలన్.

విస్తృతీకరించబడ్డ యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో కామన్వెల్తులోని ఆఫ్రికా, దక్షిణ అమెరికా (కరేబియన్) దేశాలకు సహేతుక సభ్యత్వ ప్రతిపత్తి కల్పించాలన్న వివాదాస్పద సమస్యను పరిశీలించేందుకు కామన్వెల్తు సభకు చెందిన ఒక గ్రూపును బ్రిటన్ అభిప్రాయాలన్నిటినీ గూర్చి బ్రస్సెల్స్ సమావేశంలో వాళ్లూన్న కోర్ట్, కామన్వెల్తు వలసల మంత్రి డంకన్ శాండిస్‌లు వివరించారు.

తరువాత భారత, పాకిస్థాన్, సింహళంలాంటి ఆసియాదేశాల సరుకుల విషయమై; కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల సంప్రదాయక వ్యవసాయ తరితర సరుకుల ఎగుమతులగూర్చి, పశ్చిమ ఎగుమతులగూర్చి చర్చించే యూరప్ గ్రూపులు సమావేశమైనాయి.

ఉమ్మడిమార్కెట్‌లో పరిపూర్ణ సభ్యత్వాన్ని ఘనా, నైజీరియా, టాంగ్యాకాలు ఇదివరకే వ్యతిరేకించాయి. కాని సహేతుక సభ్యత్వ స్వీకరణకు రొడీషియా-న్యాసాలాండ్ ఫెడరేషన్, ట్రినిడాడ్ టొబాగోలు మాత్రమే అనుకూలత ప్రకటించాయి.

కామన్వెల్తు ఉమ్మడి మార్కెట్ ఘర్షణ, ఓటర్లలో మాక్మిలన్ ప్రభుత్వ ప్రతిపత్తిపై చెడుప్రభావం కలిగించవచ్చునని బ్రిటిష్ పాలకపార్టీయైన కన్సర్వేటివ్‌పార్టీ అధికారులు చాలా ఆందోళన చెందుతున్నారని తెలుస్తోంది.

రొంబ మోసం

లడక్ పర్యటనపై పార్లమెంటు సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

భారత - చైనాల తగాదా దృష్ట్యా లడక్ పరిస్థితిని గురించి ఇటీవల ఎక్కువగా వార్తలు విడుదలవుతున్నాయి గనుక స్వయంగా పార్లమెంటు సభ్యులు అక్కడి పరిస్థితులను చూసే పద్ధతిని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

మొదటి దళం పదిమందితో కెళ్లి నిస్పృహతో, కోపంగా ఇక్కడికి తిరిగి వచ్చింది. తమకేమీ కాలేదని వా ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ విషయమై ఆ పార్లమెంటు సభ్యులు ప్రధాని నెహ్రూకు ప్రాతపూర్వకంగా ఫిర్యాదుచేయాలని, అసలు మొత్తం వ్యవహారంపైనే నిరసన తెలియజేయాలని భావిస్తున్నారు.

అంతేకాకుండా గడ్డిపరక కూడ మొలకెత్తని ప్రాంతంలో ధాన్యం పండించటానికై చేసిన ప్రయత్నాలను పార్లమెంటు ప్రభ్యులకు చూపించారుట. బంగాళా దుంపలు పెరిగే క్షేత్రాన్ని చూపించారట. పార్లమెంటు సభ్యులు గౌరవార్థం ఒక సాంస్కృతిక ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారుట.

ఈ తతంగమంతా గిట్టని జనసంఘ సభ్యుడు శ్రీ వాజ్‌పాయ్ కోపంతో "రొంబ మోసం" అన్నారు.

లడక్ ప్రాంతంలోఉన్న భిన్నమైన వాతావరణంలో భారతసైనికులు నిర్వహించుకున్న బాధ్యతి మాత్రం తీవ్రమైందని సభ్యులు కొనియాడారు.

మాస్కోకు భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నాయకత్వాన భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గ మొకటి నేడిక్కడినుండి మాస్కోకు బయల్దేరి వెళ్ళింది.

ఈ ప్రతినిధివర్గం సోవియట్ యూనియన్‌లో వివిధ ప్రాంతాల్ని సందర్శిస్తుంది. ఆ తరువాత తుంగోలియా రిపబ్లిక్‌నుకూడా సందర్శిస్తుంది. ఈ ప్రతినిధివర్గం ఉభయ దేశాల (సోవియట్, మంగోలియా) పార్లమెంటులకు అతిథులుగా వుంటారు.

ఈ ప్రతినిధివర్గంలో పార్లమెంటు సభ్యులు, లోక్‌సభ కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. కౌల్ వున్నారు.

ప్రతినిధివర్గంలో ఈ క్రింది వారున్నారు:

శ్రీయుతులు జె. ఎన్. హజారికా, ఇంద్రజిత్ నుల్లా, తారా, బకార్ అలీ మిర్జా; శ్రీమతి శారదాముఖర్జీ; సర్దార్ పాంథే (కమూనిస్టు); రోహిత్ దేవ్; జనేశ్వర్ నాథ్ వోహ్రా; బి. కె. పి. సిన్హా

సరిహద్దు పరిస్థితిపై పరస్పర ఆరోపణలు

మాక్ మాహన్ రేఖ దాటివచ్చినట్లుందని మన ప్రభుత్వం: భారతీయులే తమ భూభాగంలో ప్రవేశించారని చైనా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

భూటాన్ నేపాల్, టిబెట్ సరిహద్దు రేఖలు కలిసే ప్రాంతంలోగల ఒక భారతీయ గస్తీ కేంద్రానికి కొన్నివందల గజాలమేరలో చైనా సైనికులు కనిపించారని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ధృవపరిచారు. అయితే చైనా సైనికుల సంఖ్యను గురించి నేటి ఉదయం పత్రికలు ఇచ్చిన వార్తలు అతిశయోక్తులతో కూడుకొని వున్నవన్నాడు.

తూర్పు మండల సైనికాధికారులు భారతీయ గస్తీకేంద్రంతోనే సంబంధాలు పుంజుకొన్నారనీ, పరిస్థితి అదుపులో వున్నదనీ అన్నాడు.

విదేశాంగశాఖ ప్రతినిధి ఇంకా ఇలా అన్నాడు:

"మన గస్తీ కేంద్రానికి కొన్నివందల గజాలమేరలో చైనా సైనికబృందం వున్నదని తాజా వార్తలు తెలియజేస్తున్నాయి. చైనా సైనికులు అంతర్జాతీయ సరిహద్దు దాటి భారతభూభాగంపై వున్నట్లు కూడ ఈ వార్తలనుబట్టి కనిపిస్తున్నది.

ఈప్రాంతంలో మాక్ మోహన్ రేఖ అంతర్జాతీయ సరిహద్దు. ఈ రేఖ టాంగ్ లామిట్టుపాయగుండా వెడుతుంది.

చైనా సైనికుల సంఖ్యను గురించి ఉదయం పత్రికలు అతిశయోక్తులు ప్రకటించాయి." (చైనా సైనికులు చివరకు వుంటారని కొన్ని పత్రికలు ప్రకటించాయి.)

లండన్‌లోవున్న ప్రధాని నెహ్రూకు ఇక్కడి పరిణామాలను గురించి తెలియజేశారని తెలుస్తున్నది.

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు శ్రీనగర్ నుండి వస్తూనే సైనిక శాఖాధికారులను కలుసుకొని పరిస్థితి గూర్చి చర్చించారు.

షిల్లాంగ్‌కు చేరిన తాజా వార్తలను బట్టి భారతదేశగస్తీ కేంద్రంలో అస్సాం రైఫిల్ దళ సభ్యులు 50 మంది ఉన్నారు. చైనా సైనికులు టాంగ్ లాకు 800 గజాల దూరంలో వున్నారు. వీరు వాగువైపుల వంతెన దాటి సెప్టెంబరు 9వ తేదీ (ఆదివారం) 2-30 గంటలకు ఇవతలి వారికి కనిపించారు. ఈ విషయం తెలిసి తూర్పు మండల సైనికాధికారి ఇవాల్ యల్. పి. సేన్ నిన్న తేజ్‌పూర్ చేరుకొన్నారు.

చైనా ప్రకటన

హాంకాంగ్, సెప్టెంబరు 13

భారత సైనికులే 'మాక్ మాహన్' రేఖనుదాటి టిబెట్ భూభాగంలో "దురాక్రమణకు ఉపయోగపడే గస్తీ కేంద్రాన్ని" నెలకొల్పారని చైనా నేడు తెలిపినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఆగస్టు 29 న, సెప్టెంబరు 9 న, సెప్టెంబరు పదవతేదీన భారత విమానాలు చైనా సరిహద్దును అతిక్రమించి, లిఅనే గ్రామంపైకి వచ్చాయనికూడా ఈ ప్రకటనలో తెలిపారు.

ఈ లి గ్రామానికి చెందిన చిడాంగ్ అనేచోటికి సమీపంలోనే భారతీయ సైనికులు ఇప్పుడు తమ గస్తీకేంద్రాన్ని నెలకొల్పారని తెలిపారు. భారత సైనికులు మాక్ మాహన్ రేఖను దాటి యల్ లో తొమ్మిదిసార్లు అతిక్రమించారనీ, టిబెట్‌లోని లాంగ్జూ ముదలైన ప్రాంతాలకు చీకాకు కలిగించారనీ, ఈ పత్రికలో అన్నారు.

ఎక్కడకీ పయనం?



జాతీయాదాయం ఏమైందో విచారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీవారు మొత్తం ఆర్థిక కార్యాకలాపాలన్నింటిని తమ చిత్తం వచ్చినట్లు నడిపించగల బడా పెట్టుబడిదారుల చేతుల్లో నేడు దేశ పారిశ్రామిక రంగమంతా ఉందని తమ ముసాయిదా నివేదికలో తెలియజేశారు

(నేషనల్ హెరాల్డు సౌజన్యంతో)

క్యూబాకు రష్యా సాయం వల్ల అమెరికాకుప్రమాదమేమీ లేదు

అయితే సోవియట్ సరుకును 'నాటో' దేశాల నౌకలు క్యూబాకు చేరవేయరాదని కెన్నెడీ 'సలహా'

వాషింగ్టన్, సెప్టెంబరు 13

క్యూబాకు సోవియట్ సహాయంవల్ల తీవ్రప్రమాదమేమి లేదనీ, క్యూబా విషయంలో ప్రస్తుతానికి అమెరికా ఏకపక్షంగా సైనిక బోర్డాసికి తలపడాల్సిన అవసరంలేదనీ. అసలిలా తలపడ్డం న్యాయబద్ధంకాదనీ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు టెలివిజన్ పత్రికాగోష్ఠిలో చెప్పారు

అందువల్ల అటువంటి జోక్యాన్ని వుండదు అని కూడా కెన్నెడీ అన్నారు.

అయితే, అదేసమయంలో కెన్నెడీ, అమెరికా భద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టే ఏ పరిణామాలనైనా గట్టిగా ఎదుర్కొనేందుకు అమెరికా సిద్ధంగా వుంటుందని క్యూబా, సోవియట్ యూనియన్‌లను బెదిరించారు.

ఈలోగా అటువంటి ప్రమాదం రాకుండా ఆపుచేసేందుకు తమ శక్తికొలదీ ప్రయత్నిస్తామని కెన్నెడీ అన్నారు.

ఈ సెలాళువను దక్షిణ అమెరికా విదేశాంవంత్రుల సమావేశంలో అమెరికా ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను ప్రవేశపెట్టనున్నదని కెన్నెడీ వెల్లడించారు. అయితే, ఆ ప్రతిపాదనలు ఏమై వుండవచ్చో తెలుపనిరాకరించారు.

అమెరికా భద్రతకు ఏర్పడే ప్రమాదం మూలంగా తమ దేశాల స్వేచ్ఛాపౌరులకు ఎట్టి ప్రమాదకర పరిస్థితులకు ఏర్పడగలవో దక్షిణ అమెరికా మిత్రదేశాలు గుర్తించాలనికూడ కెన్నెడీ బెదిరించారు. క్యూబా వర్తకంలో తమ నౌకలు పాల్గొనడంవల్ల ఏర్పడే చిక్కుల్ని ఉత్తర అట్లాంటిక్ సైనికకూటమిలోని అమెరికా మిత్రదేశాలు గుర్తించాలనికూడా కెన్నెడీ అన్నారు.

క్యూబాకు పెద్దపెట్టున సోవియట్ పాంతేతిక నిపుణులు రావడం, ఆ దేశానికి సోవియట్ సైనికసహాయం అందజేయడంవల్ల ప్రస్తుతం పశ్చిమార్ధగోళంలోని ఏప్రాంతానికీ తీవ్రప్రమాదమేమీ లేదని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడొక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

వైనాలో కూల్చివేయబడిన తమ యు-2 విమానానికి బదులుగా మరొకదానిని పంపించమని అమెరికాను కొమింటాంగ్ ముఖ్యాధికారులు కోరినట్లు వచ్చిన వార్తలపై విలేకరులు ప్రశ్నించగా కెన్నెడీ పైవిధంగా జవాబిచ్చారు.

కొమింటాంగ్ ముఖ్యులు తప్పిస్తే మరే విదేశానికి యు-2 విమానాలను అమెరికా అమ్మలేదని కెన్నెడీ అన్నారు. 1960 జూలైలో చాంగ్‌కైషేక్ ముఖ్యులు వాషింగ్టన్‌కు రెండు యు 2 విమానాలు అమ్మే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడొక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

కాటంగా ఆరోపణ ఐరాస ఖండన

ఐరాస, సెప్టెంబరు 13

ఎలిజబెత్‌విల్లీ (కాటంగా)లోని ఐరాస సేనలు ముందుగానే ప్లాను వేసుకొని నిన్న కాటంగా సైనికులపై దాడి చేశాయని, ఈ సందర్భంలో ఇద్దరు కాటంగా సైనికులు ఇనిపోతూ గాయపడ్డారని కాటంగా అధికారులు చేసిన ఆరోపణలను ఐరాస అధికారులు నేడు ఖండించారు. ఈ ఆరోపణ శుద్ధ అబద్ధమని, కట్టుకథ అని ఐరాస ప్రతినిధి విమర్శించారు.

అమెరికా నుఖండిస్తూ చైనా అంతటా సభలు

యు-2 విమానాన్ని కూల్చడం కొమింటాంగు ముఠాకు హెచ్చరికగా ఉండగలదని ప్రసంగాలు

హాంగ్ కాంగ్, సెప్టెంబరు 12

అమెరికా దురాక్రమణ తత్వానికి వ్యతిరేకంగా చైనాలో నలుమూలలా సభలు జరుగుతున్నాయని, యు-2 విమానానికి వంతలు అన్నివర్గాల ప్రజలను కోపోద్రిక్తులను చేసిందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

యు-2 విమానాన్ని కూల్చడం చైనా వైమానికబలం, సైనిక నైపుణ్యాం అధునిక సాధనసంపత్తి అప్రతిహతమైనవని ఋజువు చేసిందని. ఈ ఘటన కొమింటాంగ్ ముఠాకు హెచ్చరికవంటిదని వక్తలు పేర్కొన్నారు.

పూకియన్ రాష్ట్రం రాజధాని ఫూచౌలో జరిగిన సభలో ఒక సైనిక ప్రతినిధి ప్రసంగిస్తూ, తైవాన్ బందిపోటులు అమెరికా మద్దతుతో ఎదురుగాడి జరపడానికి సిద్ధంగా ఉన్నారని యు-2 ఘటన విదితం చేస్తున్నదని అన్నారు. కోస్తాప్రాంతాలలో వుండే వారు అప్రమత్తులై ఉండాలని, తీరరక్షణ, శేణులను పటిష్టం చేయాలని ఉద్బోధించారు.

యు-2 విమానాలు అమ్మబోమని కెన్నెడీ

వాషింగ్టన్, సెప్టెంబరు 13

కొమింటాంగ్ ముఠాకు కొత్తగా యు-2 విమానాలు అమ్మే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడొక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

వైనాలో కూల్చివేయబడిన తమ యు-2 విమానానికి బదులుగా మరొకదానిని పంపించమని అమెరికాను కొమింటాంగ్ ముఠా అర్థించగలదని వచ్చిన వార్తలపై విలేకరులు ప్రశ్నించగా కెన్నెడీ పైవిధంగా జవాబిచ్చారు.

కొమింటాంగ్ ముఠాకు తప్పిస్తే మరే విదేశానికి యు-2 విమానాలను అమెరికా అమ్మలేదని కెన్నెడీ అన్నారు. 1960 జూలైలో చాంగ్‌కైషేక్ ముఠాకు రెండు యు-2 విమానాలు అమ్మడానికి అమెరికా ఎగుమతి లైసెన్సులను ఇచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు అలాంటి లైసెన్సులు ఎవ్వరికీ ఉద్దేశం లేదని కెన్నెడీ అన్నారు.

లాభసాటిగాని చిన్న తరహా నారుమళ్ళు

ప్రభుత్వ క్షేత్రాల్ని రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 14

ఆంధ్రప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వంవారివి చిన్న తరహా నారుమళ్ళ క్షేత్రాలు ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని తెలియజేశారు. ఈచిన్న తరహా క్షేత్రాలు లాభసాటిగాలేనందు వలనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు.

ఇలాంటి నారుమళ్ళ క్షేత్రాలు రాష్ట్రంలో సుమారు కొన్నివేలు వున్నాయనీ, వీటిలో 400 క్షేత్రాలు మాత్రమే లాభదాయకమైనవని మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

ఈ నారుమళ్ళు ఒక్కొక్కటి 15 ఎకరాలనుండి 0 ఎకరాల విస్తీర్ణం కలవని అన్నారు.

(చిన్న తరహా నారుమళ్ళ క్షేత్రాలు ఆర్థికంగా లాభదాయకం కావని శాసనసభలో ప్రతిపక్షాలు అనేకసార్లు వాదించిన సంగతి పాఠకులకు తెలిసిన విషయమే)

ఈచిన్న తరహా నారుమళ్ళ క్షేత్రాలలో ప్రభుత్వానికేమీ స్వంతి మళ్ళు లేవనీ, ఇవన్నీ రైతుల వద్దనుండి కౌలుకు తీసుకొన్నవేనని కూడా మంత్రి చెప్పారు. చిన్నతరహా మళ్ళు ఆర్థికంగా లాభకరంగా వున్న విషయాన్ని కూడా మంత్రి అంగీకరించారు. వాటికన్న పెద్ద తరహా నారుమళ్ళు చాల లాభకరంగా వున్నాయని ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని కందుకూరు తాలూకాకు చెందిన రాళ్ళపాడు ప్రాజెక్టు క్రింద నున్న 600 ఎకరాల నారుమళ్లు చాల లాభసాటిగా వున్నాయని అన్నారు. ఈ పెద్ద తరహా మళ్ళకోసం క్షేత్రాలను సేకరిస్తున్నామని ఆయన చెప్పారు.

దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రులతో కె. సి. రెడ్డి చర్చలు

మద్రాసు, సెప్టెంబరు 14

ప్రణాళిక పథకాలను త్వరితగతిని అమలుజరిపే విషయమై ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ ముఖ్యమంత్రులతో తాను సంప్రతింపులు జరుపుతున్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడిక్కడ అన్నారు.

రెండురోజులపాటు ఇక్కడ గడిపేందుకు వచ్చిన మంత్రి విమానాశ్రయంలో పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ప్రాంతీయ అసమానతలను తొలగించే పద్ధతిలో ప్రణాళిక పథకాలు త్వరితగతిని అమలు జరగడం లేదని తాను నట్టువలగా ఉన్నానని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పలతో ఇప్పటికే తాను సంప్రతింపులు జరిపానని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు;

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నుకూడ ఈ సంప్రతింపులలో నే కలుసుకొని రాష్ట్రాల పారిశ్రామికాభివృద్ధిని గురించి చర్చలు జరుపుతాను.

తిరువనంతపురం వెళ్ళి కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాను పిళ్ళైనుకూడ కలుసుకొని మాట్లాడతారుట.

యూ - 2 విమానాలు అమ్మడానికి అమెరికా ఎగుమతి లైసెన్సులను ఇచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు అలాంటి లైసెన్సులు ఎవ్వరికీ ఉద్దేశం లేదని కెన్నెడీ అన్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి

మెరుగు కాగలదని ఆంధ్ర వ్యవసాయ మంత్రి విశ్వాసం

హైదరాబాద్, సెప్టెంబరు 14

రాష్ట్రంలో ఆహారపరిస్థితి మెరుగుకాగలదనే విశ్వాసాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ వెల్లడించారు ఇటీవల రాయలసీమ జిల్లాలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో వర్షాలు పడినందున అక్కడి రైతులలో ఆందోళన కొంత తగ్గిందని ఆయన అన్నారు. ఈ జిల్లాలో సజ్జలు, రాగులు మెట్టపంటలు బాగానే వున్నాయని అన్నారు.

మార్చి నెలనుండి ఇప్పటి వరకూ బియ్యంధర ఒకరూపాయినుండి రెండు రూపాయలకు పెరిగిందన్నారు.

చౌకధాన్యం డిపోలలో నిల్వలు ఎక్కువగానే వున్నాయని మంత్రి చెప్పారు. కేంద్రప్రభుత్వం ఈ డిపోలకు 9,241 టన్నుల బియ్యం కేటాయించిందని, అందులో 2,000 టన్నులు అమెరికన్ బియ్యమనీ అన్నారు. బియ్యం ఖరీదు ఒక కిలోగ్రాముకు 48 న. పై. లు వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర 44 న. పై. అని చెప్పారు.

అయితే, ఈ వ్యత్యాస మెందుకని విలేకరులు ప్రశ్నించగా, వాణాళ్ళు వగైరాల మూలంగా ఆ నాలుగు పైసలు ఎక్కువైందన్నారు. మార్కెటులో బియ్యం ధర 100 కిలోగ్రాములకు రు. 52 నుండి 58 వరకూ వుందని మంత్రి చెప్పారు.

ఆంధ్రనుండి గత సంవత్సరం కేరళ రాష్ట్రానికి 5 లక్షల టన్నులూ; ఈ సంవత్సరం ఇప్పటివరకూ 4 లక్షల టన్నులు ఎగుమతి చేసినట్లు మంత్రి తెలిపారు.

అమెరికన్ బియ్యం తినడంవల్ల దేశంలోని కొన్ని రాష్ట్రాలలో కొన్ని రసాయన పదార్థాలకలగాపులగంవల్ల వ్యాధులు వస్తున్నట్లు, నపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి గదా, మరి ఆ విషయమై జాగ్రత్తలు తీసుకుంటారా అని విలేకరులు అడిగారు. దీనికి మంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రానికి సంబంధించినంతవరకూ అటువంటి ఫిర్యాదులేమీ రాలేదని అయినా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి అన్నారు. (వి. వి.)

1964 నుండి నీటిపన్ను విద్యుచ్ఛక్తి

హైదరాబాద్, సెప్టెంబరు 13

రాష్ట్ర ఇంజినీరు రూపొందించిన పథకం ప్రకారం, ఎగువ నీటి జలవిద్యుత్ ప్రాజెక్టులనుండి 1964 లో మొదటి కిలోవాట్ విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకు 7 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నవిషయం పాఠకులకు విదితమే.

వాతావరణం

విజయవాడ, సెప్టెంబరు 14

సెప్టెంబరు 16 వ తేదీ ఉదయంలోగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాజిల్లాలు అన్నిప్రాంతాలలోను, రాయలసీమ, తెలంగాణా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లోను కొద్దిపాటి వర్షంగాని, ఉరుములతో కూడిన జల్లులుగాని పడవచ్చు.

విశాలాంధ్ర

బ్యాంక్ ఉద్యోగుల కోర్కెలు

కలకత్తాలో సమావేశమైన అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల వార్షిక మహాసభ, దేశంలోని బ్యాంకు పరిశ్రమను ప్రభుత్వం జాతీయంచెయాలని కోరడం సమంజసమైనది.

స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రోజుల్లో, దేశవిభజనవల్ల బ్యాంకింగ్ పరిశ్రమ దెబ్బతిన్నది. కాని ఈనాడు ఆ దెబ్బనుండి కోలుకొని ఎంతగానో అభివృద్ధి చెందింది. మూడవ ప్రణాళిక అంతమయ్యేసరికి బ్యాంకు డిపాజిట్ల విలువ నాలుగువేలకోట్ల రూపాయలు ఉంటుందని, రిజర్వుబ్యాంకు అంగీకరించిన లెక్కలే తెల్పుతున్నాయి. 1960లో కన్నా 1961 లో బ్యాంకింగ్ పరిశ్రమకు నికరాదాయం 41 శాతం పెరిగింది. ఇదేకాలంలో 38 శాతం నుండి 31 శాతానికి దైనందిన (ఎస్టాబ్లిష్ మెంట్) ఖర్చులు తగ్గాయి ఇలా బ్యాంకింగ్ పరిశ్రమ విపరీతలాభాలు గడించుతున్నా, బ్యాంకు ఉద్యోగుల జీతనాతాల విషయంలో వారిలో చాలా అసంతృప్తి పెరగేవిధంగా ప్రవర్తించుతూంది. ఇటీవల ప్రకటించిన దేశాయ్ అవార్డుకూడా బ్యాంకు ఉద్యోగులను సంతృప్తి పరచకపోగా వారి ఆగ్రహానికి గురిచేసింది. బ్యాంకు ఉద్యోగుల కోర్కెలను ఈ అవార్డు ఏమాత్రమూ తీర్చదని కలకత్తా సమావేశం తీర్మానించింది. ఈ అవార్డు ఫలితంగా కొన్ని ముఖ్యమైన బ్యాంకులలో 2 నుండి 3 శాతం మాత్రమే జీతం పెరుగుతుంది. దేశం మొత్తంమీద తీసుకుంటే 6 నుండి 7 శాతంకన్నా ఈ హెచ్చింపు జరగదు పైన చెప్పిన లాభాలకూ ఈ హెచ్చింపునకూ ఏమాత్రం పొసగడంలేదు. అంతేగాదు మధ్యతరగతికి చెందిన ఈ బ్యాంకు ఉద్యోగుల జీవన పరిస్థితుల దృష్ట్యా ఈ పెంపుదల ఏమాత్రం సరిపోదు.

దేశాయి అవార్డు అనేక ముఖ్యమైన సమస్యలను పరిశీలించకపోగా, ఇటీవలే బ్యాంకు ఉద్యోగులు జీతం, అలవెన్సుల విషయంలో పొందే సౌకర్యాలను కూడా తగ్గించివేస్తుందని, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల కార్యదర్శి ఒక సందర్భంలో విమర్శించారు

ప్రణాళికాబద్ధమైన మన ఆర్థిక విధానంలో బ్యాంకింగ్ పరిశ్రమ చాలా కీలకపాత్ర వహించుతుంది దానిలో పారిశ్రామికశాంతి అవసరం. కాని బ్యాంకు ఉద్యోగుల పరిస్థితులలో మార్పురానిదే, శాంతి ఏర్పడటం అసంభవం.

అర్థిక రంగంలో కీలకమైన స్థానాలలోను, ఉత్పత్తి పంపకం రంగాలలోనూ, ప్రైవేటుబ్యాంకర్ల ప్రాబల్యం ఎక్కువగా ఉండటం వల్లనే ఈనాడు దేశంలో ధరలను అదుపులో పెట్టలేక పోతున్నది ప్రభుత్వం. బ్యాంకు వ్యాపారం ప్రైవేటు యాజమాన్యం కింద ఉన్నందునే, ఆహార ధాన్యాలను, ఇతర జీవితావసర వస్తువులను కొని, నిల్వజేసి వారికి బ్యాంకులు తక్కువ వడ్డీకి ధారాళంగా అప్పులిస్తున్నాయి. చట్టా వ్యాపారాన్ని ఆ విధంగా పోత్సహించుతున్నాయి ఈ విధంగా ప్రైవేటు బ్యాంకులు కీలకమైన స్థానం ఆక్రమించుకొని మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి అందుచేత బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేయడం, బ్యాంకు ఉద్యోగుల కోర్కెలను సంతృప్తిపరిచే విధంగా దేశాయి అవార్డు ప్రతిపదికను మార్చడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

బ్రెజిల్ మంత్రివర్గ రాజీనామా

రియోడిజనిరో, సెప్టెంబరు 13

ప్రధాని బ్రోచాడో డాలోకా నాయకత్వంగల ప్రభుత్వం సమస్యలు చక్కదిద్దలేక రాజీనామా చేశారు. కొత్త మంత్రివర్గానికి బ్రెజిల్ విదేశాంగమంత్రి ఎ. ఎ. డి మెల్లో ఫ్రాంకో నేతృత్వం వహించారు.

నల్లగొండజిల్లా పర్యటన - 2

సమితుల వ్యవసాయ పథకాల్లో పునర్వ్యవస్థీకరణ

అప్పుల, సబ్సిడీల దుర్వినియోగం

వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధించటం పంచాయితీ సమితి లక్ష్యాలలో అతి ప్రధానమైంది.

సబ్సిడీబావులు, మేలిరకం విత్తనాల పంపకం, కంపోస్టు ఎరువుల తయారీ, ఎరువుల సరఫరా, ఉత్తమ వ్యవసాయ పనిముట్లు పంపకం మొదలైనవి ఈ లక్ష్యసాధనకు ఉపయోగించే కార్యక్రమాలు.

ప్రతి సంవత్సరం సమితిలో, సర్పంచులలో, శాసనసభలో ఇంత కంపోస్టు ఎరువు తయారు చేశాం. ఇన్ని వేల టన్నుల ఎరువులు పంచాం అంటూ కర్మ చెమరిపోయే అంకెలుమనముందుంచుతారు మంత్రులు.

ఆ అంకెలు ఒక సంవత్సరంకన్నా మరో సంవత్సరం పెరుగుతుంటాయి. కాని విచిత్రమేమంటే ఇవన్ని అధికోత్పత్తికి దారితీయడంలేదు. ఉత్పత్తి తగ్గుతూంది!

నిన్న కాక మొన్న సేకరించిన్న బ్యాంకు ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ వ్యవసాయ ఉత్పత్తిపడిపోయిందని చెప్పింది. మొన్న జరిగిన శాసనసభా సమావేశంలో కూడా తిండిగింజల, ఆపరాల ఉత్పత్తి, సంవత్సరం తర్వాత సంవత్సరం ఎలా పడిపోతున్నాయో ఇటు మంత్రులు, అటు శాసనసభ్యులు చెప్పారు.

ఇదంతా విచిత్రంగాలేదూ? ఇది వైపరీత్యంగా కనిపడటంలేదూ? ఎరువులు ఎక్కువ వెచ్చుట మేమిటి? పంటలు తగ్గట మేమిటి?

ఈ లెక్కలన్నీ గ్రామ స్థాయిలో గ్రామ సేవక్‌లు సమీకరించి వైకేంద్రపు తారు. వాటివాధారంగా చేసుకొని, ఈ లెక్కలు ప్రచురింపబడుతుంటాయి. ఇవి ఎంత వాస్తవమో, ఈ లెక్కలు ఎలా సేకరింపబడతాయో, చాలమంది గ్రామ సేవక్‌లు వాటిని ఇంట్లోనే కూర్చుని అన్ని గ్రామాలు తిరక్కుండానే ఎలా సృష్టిస్తారో, అటు అధికారులకు ఇటు అధికారులకు తెలియని రహస్యం కాదు. ఈ అంకెల్ని చూచుకొని బలుపో, వాపో, తెల్సుకోకుండా ప్రకటనలు చేస్తే గ్రామాల్లో అరి దుదుపుకునే వారున్నారు.

సబ్సిడి బావులు

ఇక సబ్సిడిబావుల గురించి వ్రాయాలంటే ఒకభారతం వ్రాయవచ్చు సమితి రు 150/- లు అప్పుగాయిచి, అతను ఆ బావి త్రవ్వి రెండు ఎకరాల మాగాణి సాగుచేసి చూపిస్తే, ఆ అప్పు సబ్సిడిగా మార్చబడుతుంది.

గ్రామాల్లోకి పోయి విచారణ చేస్తూంటే, చెప్పిన విషయాలు వింటూంటే ఎవరికైనా విషాదం కలుగుతుంది.

మొదటివిషయం: బాగా డబ్బుగల వారికి, సబ్సిడి లేకపోయినా, తమంతట తాము త్రవ్వించుకోగల స్తోమతుకల వారికి ఈ సబ్సిడీ బావులు మంజూరు చేయటం.

రెండవ విషయం: ఇదివరకేవున్న పాతబావికి మెరుగు పూసి, అదే కొత్తగా త్రవ్విన బావిగాచూపి, ఆ డబ్బు స్వంతఖర్చుకు వాడుకోవడం.

మూడవ విషయం: అసలు బావి త్రవ్వకుండానే ఏవో సాకులు చెపుతూండటం.

నాల్గవ విషయం: పరిపాలుకుడు అప్పుకోవ్వత్తిని ఈ సబ్సిడీలుయిస్తే, ఆ బావిక్రింద తోటలు వగైరా పెంచటం.

ఆయిదవ విషయం: ప్రభుత్వానికి గాని, సహకార సంస్థల్లోగాని బాకీ వుంటే ఈ అప్పులివ్వబడవు. కాని శిస్తులు బాకీ వున్నవారికి, ఆబ్కారీ బాకీ వున్నవారికి, ఏమీ బాకీలు లేనట్లు సర్టిఫికెట్లు దొరకుతున్నాయి! ఏమీ బాకీలేనివానికి బాకీ వున్నట్లు అధ్వాంతరాలు వస్తున్నాయి!

ఆరవ విషయం: సబ్సిడ బావి మంజూరయ్యేసరికి, ఆఫీసులచుట్టూ తిరిగేసరికి 50 నుంచి 100 రూపాయలు వదిలిపోతాయి చిన్న మొత్తాలు పాపం ఉద్యమానికి కొనిపోస్తే 50 రూపాయలు, కొనిపోస్తే నూరు రూపాయలు విధిగా చెల్లించుకోవాలి. చేతికివచ్చేసరికి సంతో, రెండువందలో తక్కువ వస్తాయి. ఆ మిగిలిన డబ్బులో తాలు లాంతి డబ్బు కోడించినా బాని ఎగ్గూహ తీయాల్సిన కాబట్టి ఆ డబ్బు మళ్లీ అందుకు భర్తు చేయటం.

చెప్పుకుగా ఇంకా అనేక విషయాలున్నాయి. ఉదాహరణకు హుజూర్‌నగర్ సమితిలోని ఒక గ్రామంలో ఒకే వ్యక్తికి సబ్సిడీ బావి, బావి త్రవ్వకానికి తగ్గట్టు అప్పు, పాత బావి బాగుకు అప్పు - మూడు వర్తులు క్రింద డబ్బు లభించింది!

ఒక్కొక్క విషయంలో అనేక ఉదాహరణలు ఇవ్వగల్గు. ఒక్కొక్క సమితిలో ఈ ఉదాహరణలు కోళ్లల్లు అనా వున్నాయి. చిరకాల్ సమితిలో 150 నుంచి 700 ఎకరాలు బగలగల్గుతో మాట్లాడాయి. ఆ ఇదంతా కొరివితో తలగోకికొన్నట్లున్న దనూ! ఇంతా అసంతృప్తి, విమర్శ వచ్చినా, పోనీ ఇన్ని వేలటన్నులు ఆహార ధాన్యాలు ఎక్కువగా పండించామనే సంతృప్తికి (కాగితాలలోనైతే లెక్కల్లో కాదు) అవకాశముందా?

ఈ సబ్సిడీబావి తెచ్చుకోవటానికి ఆ రైతు ఇదివరకటికన్నా ఏమైనా తక్కువ అవస్థపడుతున్నాడా అంటే అదీలేదు. సమితి వచ్చినతర్వాత లంచాలు ఇన్నుకోవచ్చినఅవస్థతప్పిందా అంటే అదీలేదు. ఓ అడుగును కార్యాలయాలచుట్టూ తిరిగి అడుగును సర్టిఫికేట్లు తెచ్చుకోవాలి. ఇదివరకైతే అంతటితో సరి. తాసిల్దారు సంతృప్తి పడితే బావి శాంక్షనుఅయ్యేది. ఇపుడు సమితి ఆమోదముద్ర కూడా లభించాలి. ఇది వరకు రైతుఅరడజను ఆఫీసుల చుట్టూ తిరగాల్సివస్తే, ఇపుడు ఇంకో ఆఫీసుచుట్టూ తిరగాల్సున్నమాట. ఒక సమితి అధికారి మాత్రం ఇదివరకటికన్నా త్వరగానే సబ్సిడీ బావులు లభిస్తున్నాయని అన్నారు.

అనధికారులతో కూడిన సమితి ఆవతరణ తర్వాత తన పనిసులువైందని రైతు అనుకోలేక పోతున్నాడు.

ఈ అనుభవాలను, ఇబ్బందులను దృష్టిలో పుంచుకొని ప్రభుత్వం ఈ విధానాన్ని పునరాలోచించాలి.

ఎలాగూ ఇచ్చే అప్పులు బావి త్రవ్వి రెండు ఎకరాలు తరిసేవ్యం చేసిన తర్వాతే సబ్సిడిగా మారుస్తున్నారు కాబట్టి తిరిగి తీసుకోనే అప్పు ఇవ్వటాని కున్నంతకి చిత్తిమైన నిబంధనలు లేకుండా సడలించాలి.

ఇన్ని ఎకరాల భూమికిపైగా ఉన్నవారికి సబ్సిడీ బావులివ్వకూడదనే నిబంధన రూపొందించటంగురించి పరిశీలించాలి.

ఈ వ్యవహారంలో పంచాయితీకి కొంత పాత్ర, బాధ్యత ఇవ్వాలి. అప్పులకు ఆ పంచాయితీ సిఫార్సు చేసే పక్షంలో స్థానికప్రజలు ఊరుకోరనే భయం కలిగేలా స్థానికంగా ఉన్న సంఘాలు, పార్టీలు ఒక వాతావరణాన్ని సృష్టించాలి.

మేలురకం విత్తనాలు

మేలురకంవి త్తనాల క్షేత్రాలు ఎలా విఫలమయ్యాయో సేనిక్కడ విపులంగా వ్రాయ నవసరంలేదు.

కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఎంతో శ్రమచేసి, ప్రక్కన మామూలు రైతు పండించే దానికంటే కిష్టంగా పంట తీస్తున్నాయి ఈ క్షేత్రాలు.

ఎకరానికి నూరు రూపాయలుకన్నా ఎక్కువ కాలు పెట్టి తీసుకోవద్దనే నిబంధనఉండటంవల్ల క్షేత్రాలు పెట్టడానికి ఉత్తమమైనభూములు లభించక డీపర క్షేత్రాల్లో పెట్టడంలో ఉత్పత్తి రావటం లేదు.

కొన్ని గోదాముల్లో మేలు విత్తనాలు విడుదల లేకపోవటంవల్ల సంవత్సరాల తరబడి ముక్కిపోతున్నాయని జిల్లా పరిషత్తులో విమర్శలు వచ్చాయి. సూర్యాపేటలో కూడా ఈ అనుభవం వుంది.

ఏమైనా ప్రభుత్వం కూడా ఈ విషయం గురించి పునరాలోచిస్తుందని మొన్న శాసనసభలో నేనుమంత్రి వాగ్దానం చేశారు. చిన్న చిన్న వికాకుండా పెద్ద క్షేత్రాలు పెడితే విజయవంతం కావలసని కొందరూ, అసలు క్షేత్రాలే తీసేసి అనుభవంగల రైతులకే అప్పులిచ్చి వారిచేతనుంచి గింజలు తీసుకొని పంపకంచేస్తే బాగుంటుందని కొందరూ సలహాలిచ్చారు. హుజూర్‌నగర్ లో రెండవ పద్ధతిలో పని జరుగుతుంది. ప్రస్తుతం ఇలాంటి అనుభవాలను అధ్యయనంచేసి ఉత్తమమైన మార్గం అవలంబించాలి.

ఎరువులు

కంపోస్టు ఎరువులకోసం గోతులు ఇన్నివేలు త్రివ్వాలని ఇచ్చే లెక్కల్ని ఎంతవరకు నమ్మాలో అర్థం కావటంలేదు.

ఈ గోతులు త్రవ్వకానికి ముందు స్థలం సేకరించడం మొదటి ఇబ్బంది. ఇది చాలగ్రామాల్లో పుంజి స్థలం కొనటానికి ఎటువంటి కేటాయింపూ లేదు. గోతులు త్రవ్వినట్లు లెక్కలు మాత్రం వస్తాయి!

అటువంటి కేటాయింపు జరగనంతకాలం మధ్యలో కనబడే అభివృద్ధి అంకెల్లోనే వుంటుంది.

రసాయనిక ఎరువులు ప్రతిచోటా మంచిగిరాకవుంది. ఒకటి రెండు సమితులు తప్ప మిగతా 6 వ పేజీలో

'విశాలాంధ్ర' పత్రిక విలేకరిపై చీరాల డాక్టరు దురుసుతనం

వైద్యానికై ఆసుపత్రికి వచ్చిన యువతిని బలాత్కరించినవార్త పత్రికకుపంపాడని అక్కసు

చీరాల, సెప్టెంబరు 14

వైద్యానికి చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిన యువతిపై అక్కడ పనిచేసే సివిల్ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ రమణయ్య బలాత్కారం చేసిన వార్తను "విశాలాంధ్ర" పత్రికకు పంపించారన్న కసితో చీరాల విలేకరి శ్రీ ఎస్.మస్తాన్‌గార్ని మొన్న ఆ డాక్టరు నానా దుర్భాషలాడారు.

తన తప్పును బయట పెట్టాడనే కోపంతో లేకపైన పగ తీర్చుకోవడానికి ప్రయత్నంలో కూడా ఆ డాక్టరు ఉన్నట్లు తెలుస్తున్నది.

డాక్టరు అసభ్య ప్రవర్తనపై చర్య తీసుకొనవలసిందిగా నూ, తనపై డాక్టరు దౌర్జన్య చర్యలకు దిగకుండా చూడాలని కోరుతూ గుంటూరుజిల్లా మెడికల్ ఆఫీసరుకు విలేకరి మస్తాన్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నకళ్ళను ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మంత్రికి, వైద్యశాఖ డైరెక్టరుకు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు, శాసనసభా ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారికి పంపించారు

ఫిర్యాదులో విలేకరి ఇలా తెలియజేశారు:

"గతుల వివరించబోయే దుర్ఘటనను మిక్కిలి విచారంతో మీ దృష్టికి తెస్తున్నాను. వ్యాయాన్ని, మీ శ్రద్ధ ప్రతిమలనూ కాపాడితీయులో లగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఈ రోజు (12-9-1962) సాయంత్రం సుమారు ఆరు గంటల్లో శ్రీ కోదండరామ ప్రింటింగ్ ప్రెస్ ఆవరణలో ప్రెస్ ప్రొప్రయిటర్ శ్రీ ఊటుపూరి యుసికేశ గుప్తగారితో కొంత పేరు వరద పరిస్థితిని గురించి నేను, శ్రీ ముత్తులు కోటి రాములు, నువ్వా వెంకటేశ్వర్లు గార్లము కలిసి చర్చించుకొంటున్నాము.

ఆ సమయంలో చీరాల ప్రభుత్వ ఆసు త్రి సివిల్ అసిస్టెంటు సర్జన్ డా. రమణయ్య, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. కోటిరెడ్డి, దక్షిణ రైల్వేలో టికెట్ కలెక్టరు ఉద్యోగంచేసే శ్రీ నాగేశ్వరరావుతో కలసి ఏపిజి 8732 నెంబరుకారులో ప్రెస్ వద్దకు వచ్చారు. ఆదేసమయంలో ఆసుపత్రి కాంపౌండులో ఒకయువతి బ్రతుకుపోవి వరాల్లో పొర్లాడ్తున్నట్లు ఆ దేశంలో శ్రీ యుసికేశ డాక్టరు బైటకు పరిచి కాపాడవలసే ఈడి రెండు నిముషాలాలు శ్రీ తీసుకోవాలని కోరుతున్నాము."

శాసన సభ్యులకు ఆటంకాలు

యు. పి. శాసనసభలో అన్నిపక్షాల సభ్యుల అసమ్మతి

లక్నో, సెప్టెంబరు 13

భూములపై అధికప్రశ్నల విధింపుబిల్లును నిరసిస్తూ సెప్టెంబర్ 10వ తేదీన ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలు శాసనసభ ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపిన స్వల్పదు అనేకమంది శాసన సభ్యులను సభలోకి రాకుండా పోలీసులు ఆటంకపరచారనీ, ఇది సభాహక్కులకు భంగకరమని ఉత్తరప్రదేశ్ శాసనసభలో పేదు కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు సభ్యులు, కొంతమంది కాంగ్రెసు సభ్యులుకూడా అభ్యంతరం తెలియజేశారు.

ఈ సమస్యపై శ్రీ ఎమ్ ఎస్. పాండే (సోషలిస్టు) శ్రీ రామనారాయణరాయ్ (పి. ఎస్. పి.) శ్రీ యాదవ్ (కమ్యూనిస్టు) సభాహక్కుల తీర్మానాలను ప్రతిపాదించారు.

కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ మాట్లాడుతూ, సభా ఆవరణలో పోలీసు బలగాలను సమీకరించారనీ ఇటువంటి "కాన్ సంట్రేషన్ క్యాంపు" వాతావరణంలో పనిచేయడం కష్టమని అన్నారు.

శ్రీ రామనారాయణరాయ్ (పి ఎస్.పి.) మాట్లాడుతూ, సభా భవనం ప్రధాన ద్వారం ఎదుట పోలీసులశ్రేణిని ఏర్పరచడం అవమానకరమని అన్నారు.

శ్రీ పాండే (సోషలిస్టు) మాట్లాడుతూ, సభ్యులు సభలోకి రాకుండా ఆటంకపరచడం చాలా అవమానకరమే గాక, సభాహక్కులకు భంగకరమని అన్నారు. తమ పార్టీ సభ్యులాంతి సభలోకి రావీలులేక ఇంటికి వెళ్ళిపోయారని అన్నారు.

శ్రీ జగదీశ్ ప్రసాద్ (కాం) సభ ఎదుట పడవ లేకేన జరిగిన సంఘటనలు సభాహక్కులకు భంగకరమైన అంశాలుగా ఎంచవలసి వుంటుందనిఅన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త పోలీసు బందోబస్తును సమర్థించారు.

స్పీకరు సమాధానం చెబుతూ, 10 వ తేదీ సంఘటనలపై సభ్యులు వెలిబుచ్చిన వివిధఅభిప్రాయాల దృష్ట్యా వారితో వ్యక్తిగతంగా సంప్రదింపులు జరుపుతామని, ఆ తరువాత సభాహక్కుల తీర్మానాలపై తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తామని అన్నారు.

పాకిస్తాన్‌లో పార్టీల జాతీయ సమాఖ్య

రావల్పిండి, సెప్టెంబరు 13

ఆయూబ్ ఖాన్ ప్రతిపాదించిన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య బద్ధం చేయడానికి ఆందోళన జరుపుతూంటే నియంతృత్వం పాకిస్తాన్‌లో విగ్రహ పార్టీలు గాని ఉత్తమ పద్ధతులు అనలంబించలేవని వాదించాయి.

పాలకోట్లు కూడా సమావేశం మాత్రం వద్దన్నారు బక్షి అలాగుంటే ఇటీవల శ్రీ పాయిబాబా పాలరాతి విగ్రహం ప్రతిష్ఠించి పూజలు జరిపారు.

విశాఖలో 1200 మంది నౌకా కార్మికుల సమ్మె

కూలీరేట్లు హెచ్చించాలని డిమాండ్

విశాఖపట్నం, సెప్టెంబరు 12

విశాఖపట్నం నౌకాశ్రయంలోని 1200 మంది కార్మికులు ఈనెల 1 వ తేదీనుండి, కూలిరేటు పెంచగోరి సమ్మెచేస్తున్నారు.

విశాఖపట్నం, నౌకాశ్రయం (హార్బరు)లో పరోక్షంగా నాలుగుబేర్తుబిల్ (ఓడ నిలిచేస్థానాలు) అనేకంగా కష్టపనిని కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ స్టీల్ కీట్ (మైవేట్) లిమిటెడ్ అనే కంపెనీకి కంట్రాక్టు కిచ్చింది. ఈ ఏడాది జనవరి 16 వ తేదీన ఆప్పటి కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ యీ పనికి శంకుస్థాపన చేసిన సంగతి అందరికీ తెలిసినదే. స్టీల్ క్రీట్ కంపెనీదగ్గర యింకా కొందరు సబ్ కంట్రాక్టర్లు కూడా వున్నారు. మొత్తం ఈ పనిలో 1200 కార్మికులున్నారు. వీరికి హార్బర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అనే సంఘం ఆంధ్ర ఐ. ఎన్.టి.యు.సి.లో ఒకశాఖకు చెందిన శ్రీ పి. మనవాళ్ళయ్య నాయకుడుగా గౌరవాధ్యక్షతను వున్నది. ఈ యూనియన్ యిచ్చిన హామీ నమ్మెనోటీసు ననుసరించే యీ సమ్మె జరుగుతోంది.

రోజూకూలి రేటు ప్రస్తుతమున్నదూ 2/- నుండి రూ 3/-లకు పెంచాలన్నది ప్రధానమైన కోర్కె అని తెలుస్తోంది.

లోడ 22-4-62 న కూలి రేటు నియమము ఈ యూనియన్ కు మేనేజ్‌మెంటుకు అగ్రిమెంటు జరిగి రు. 1-75 న. పై. నుండి రు. 2 కి పెరిగింది. ఆ అగ్రిమెంటు గడువు తీరకముందే, అగ్రిమెంటు అమలులో వుండగానూ, తగినంత కాలం నోటీసు యివ్వకుండానూ సమ్మెకు దిగినందు నిలాంటి చట్టవిరుద్ధ సమ్మెకు లొంగరాదన్న సంకల్పంతో యాజమాన్యులు కేంద్ర లేబరు డిస్పూట్ మెంటువారు వ్యవహరిస్తున్నారనీ, అందుచేతనే నేటికి సమ్మెమొదలంభ మై 12రోజులైనా పరిస్థితి రావకాలాలు కానరాకుండాలేదనీ, యాజమాన్యులకు రోజుకు లక్ష రూపాయిలనష్టం కలుగుతున్నదనీ అంటున్నారు. నౌకా వివరణ కార్యక్రమం ఈ మేరకు ఆలస్యమౌతోంది.

'సమ్మె ఎందుకుచేస్తున్నారో సాధారణ కార్మికునికి తెలియకపోయినా యూనియన్ లో సున్న కొందరు రౌడీలు లేదరంపులకు ఆడిన కార్మికులు పనుల్లోకి రావడంలేదు. అందుకనిసమ్మె జయప్రదంగా సాగుతోంది.' అన్న వాదు ఒకటివుంది. మరోకవైపు, వ్యవసాయ పనుల తరణం, యీ మధ్యనే వచ్చాలుపడాయి. పల్లెసీమల్లో పనులుదొరికే రోజులు, కార్మికులలో హెచ్చుమంది యింకా ఒకపాదం వ్యవసాయంలోవున్న వారే కావడంవల్ల, కంపెనీ పనిలోకివెళ్ళి తిన్నులుగానే కంటే గ్రామంపోయి పొలంపని జేసుకొని వాట్టుడబ్బులనుసంపాదించుకొందామన్న దృష్టివల్ల సమ్మె పరిస్థితి అట్లకార్మికులు వుదాసీనంగా ఉండడం సమ్మె జయప్రదం గాడానికి ఒక కారణంగా చెప్తున్నారు.

సమ్మె చట్టవిరుద్ధమని ప్రభుత్వం ప్రకటించుటకు గాను కావలసిన ఏర్పాటు జరిగినట్లు తెలుస్తోంది.

సమ్మె సర్వత్రం పరిస్థితం కాకపోతే ఈ సంఘనాయకత్వం చేతుల్లోనేవున్న పోర్టు కార్మికుల యూనియన్ ద్వారా పోర్టు ఎరుమతి దిగుమతుల పనులు స్తంభించిపోవటమే గా యీ అశాంతి విస్తరిస్తుందేమోనన్న భయం లేకపోలేదు.

పనిలోనికి వెళతానన్న వారిని వెళ్ళనీయకుండా పని జాగాలో ఆటంకం కలిగి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే తాము రంగంలోకి వస్తామన్నట్లు వంతులవారీగా పోలీసులు కాపలా మాత్రం కాస్తున్నారు.

కార్మికులు సమ్మె జేయుటానికి గానే కూడా వివిధ శాఖల ద్వారా అనేక వైపులనుండి విముఖతజేస్తే ప్రభుత్వం, యిలాటి సమ్మెను యిన్ని రోజులు కొనసాగనివ్వడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ కార్మిక సంఘానికి గల బాదరాయణ సంబంధమేనని సాధారణ కార్మికులు మాత్రం అనుకొంటున్నారు. (వి. వి.)

కైరాన్ ఎన్నికపై ట్రిబ్యునల్ విచారణ

చండీగడ్, సెప్టెంబరు 13

పంజాబు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ ఎన్నికకు చెల్లనేదని పెట్టిన పిటిషన్‌పై ఎన్నికల ట్రిబ్యునల్ నేడు విచారణ సాగించింది.

శ్రీ బలరామ్ ఉపాధ్యాయ ఈ ట్రిబ్యునల్ లో ఉన్న ఏకైక విచారణాధికారి.

శ్రీ కైరాన్ ప్రాత మూలంగా తమ పిటిషను ట్రిబ్యునల్ కు అందేలేదనీ, ఇది ఎన్నికల ఏజంట్లు గాని అభ్యర్థులు గాని ఆక్రమ పద్ధతులు అనలంబించలేదని వాదించారు.

ఆధునిక వైద్యంపై రిఫ్రెషర్ ఉపన్యాసాలు

విజయవాడలో సెప్టెంబరు 16 నుండి ఏర్పాటు

విజయవాడ, సెప్టెంబరు 14

ఆధునిక వైద్యంపై రిఫ్రెషర్ ఉపన్యాసాలు యీనెల 16 వ తేదీ నుండి ప్రతి ఆదివారం విజయవాడలో గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో జరుగుతాయి.

మద్రాసు, గుంటూరు, విశాఖపట్నం, బొంబాయి, బెజ్వాడ, తెనాలి, హైదరాబాద్‌ల నుండి ఆయా శాఖలలోని ప్రముఖులు యీ ఉపన్యాసాలు ఇస్తారు. మూడు మాసములు జరిగే ఈ ఉపన్యాసములు ప్రతి ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ఉంటాయి.

ఈ ఉపన్యాసాలకు పార్లమెంటు సభ్యులు డా॥ కె. యల్. రావుగారు ప్రారంభోత్సవం చేస్తారు.

డిసెంబరు 16వ తేదీన వార్షికోత్సవం జరుగుతుంది.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి వారు యీ ఉపన్యాసములను ఏర్పాటు చేశారు.

16వ తేదీన "ఎల్జి"పై గోష్ఠి జరుగుతుంది.

గోష్ఠిలో యీ క్రిందివారు పాల్గొంటారు.

డా॥ డి. జగన్నాథరెడ్డి (గుంటూరు వైద్యశాస్త్రాల ప్రిన్సిపాల్), కె. సూర్యనారాయణ (గుంటూరు), వి. రాఘవాచారి (గుంటూరు), బి. రామనారాయణమూర్తి, కె. కృష్ణమూర్తి (గుంటూరు). గార్లు

వివిధ రకాలవైద్యంపై ఉపన్యాసాలలో యీ క్రిందివారు పాల్గొంటారు.

డాక్టర్ బి. కె. నాయక్ హైదరాబాద్; డా. పి. లక్ష్మణరావు (గుంటూరు); డా. పి. వెంకటేశ్వరరావు (గుంటూరు); డా. యస్. సుభ్రదాదేవి (విశాఖపట్నం); డా. హెచ్. యస్. భట్ (బెల్లూరు); డా. పి. నరసింహారావు (విశాఖపట్నం); డా. సి. ఆర్. ఆర్. విశ్వనాథదాస; డా. డి. కె. కరంజవాలా; డా. వి. న్యూనారాయణ (తెనాలి); డా. వి. నాగన్న (గుంటూరు); డా. కె రోల్. ఇ. జేమ్‌సన్ (బెల్లూరు); డా. ఆర్. విశ్వనాథన్ (ఢిల్లీ). (వి. వి.)

హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి తిరిగిరాక

హైదరాబాద్, సెప్టెంబరు 14

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పశ్చిమ కోస్తాలో మూడు రోజులపాటు నౌకా విహారాలుచూచి నేటి ఉదయం బొంబాయి నుండి విమానంలో ఇక్కడికి తిరిగి వచ్చారు.

పంజాబులో భారీ వర్షాలు

చండీగడ్, సెప్టెంబరు 13

భారీవర్షాల వలన పంజాబులో వివిధ ప్రాంతాలలో నష్టాలుసంభవించాయి.

జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్ జిల్లాలలో ఆరువేల ఇండ్లకు పైగా నాశనమయి పోయాయి. అనేక వందల గ్రామాలకు నష్టం వాటిల్లింది.

చాలా ప్రాంతాలలో గంటల తరబడి భారీవర్షాలు కురిసాయి. జలంధర్ ప్రాంతంలో నాలుగు రోజుల నుండి వర్షానికి ఎడతెరిపిలేదు. కనీసం ఒక వంద గ్రామాలు కయితా దెబ్బతగిలింది.

జలంధర్ జిల్లాలోని భోగ్‌పూర్, ఆదంపూర్, ధోగ్రి, కర్తార్‌పూర్ నష్టపోయాయి అన్నిటికంటే ఎక్కువగా దెబ్బతిన్నాయని డిప్యూటీ కమిషనర్ తెలుపు చేస్తున్నారు.

లూధియానా జిల్లాలో భోర్డాం ప్రాంతం తీవ్రంగా నష్టపోయింది. పంచగ్రామాలు నిళ్ళల్లో మునిగిపోయాయి. సదిపేలు కాలిపూర్ లోని పంచి పుల్ గ్రామం, మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు టిముంపు తగిలింది.

ఈ ప్రాంతంలో వాగులు ఇండ్లు కూలిపోయాయని చెప్పబడుతున్నవి. కొన్ని గ్రామాలలో మనుషులు వాగులు కుండ ఆరుమంది లో తు పన్న దని అంటున్నారు. బాగ్రాంలో పుల్ నుండి మాగులు ఉప్పుకు ప్రవహిస్తున్నాయి ఫిరోజ్‌పూర్ జిల్లా అహోర్ పట్టణంలో కొన్ని ప్రాంతాలు వాగులు అనుకుని నీటిలో మునిగి వున్నాయి.

వాగు పొంగి పొర్లు గంధు పడి పోయాయి ఊరు ప్రజలలో ఎంతో నష్టం కలిగింది.

లూధియానా జిల్లాలో కేవలం ఒంటి పూటలు కురిసిన వర్షపు చినుకులు వాగులు నాశనాన్ని సంసంధించి ఎన్నో నష్టాలు జరిగాయి.

పంజాబ్ ఒక ముప్పు ఎదుర్కొన్నట్లు వాగు కనుపించు.

పశ్చిమ ఇరియన్‌కు ఐరాస సైనికులు

కిన్, సెప్టెంబరు 14

పశ్

విజయవాడ అజిత్ నగర్ వర్షాలవల్ల జలమయమైనదృశ్యాలు



విజయవాడ ఏలూరు రైలు కట్టపైనుండిచూస్తే అజిత్‌నగర్ : బుడమేరు వరద స్వైర విహారం ; రోడ్డు మీదనుండి వరద అజిత్ నగర్‌లో ప్రవేశించటం చూడవచ్చు.



అజిత్ నగర్‌లో మరొక వరదనిటి దృశ్యం.

బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు కొనిపోతున్న వాహనాలు

— ఫొటోలు : (అరుణా స్టూడియో)

విశాలాంగులకు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి

హైదరాబాద్‌లో ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 12

వికలాంగులకు ఉద్యోగాలు వెతికి పెట్టేందుకు ఒక ప్రత్యేక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి నేటి సాయంత్రం రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

అందులు, చెవిటివారు, మూగవారు, ఇతర అంగవైకల్యంగలవారికుఉద్యోగము సంపాదించిపెట్టేందుకు ఏర్పడిన ఎక్స్ఛేంజీలలో మనదేశంలో ఇది మొట్టమొదటిది

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిగారు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

జరోజినీదేవి ఆస్పత్రిలో నలభైవిదుకంటి ఆపరేషన్లు విజయవంతంగా జరిగాయని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈ సందర్భంలో తెలియచేశారు. గుడ్డివారికి కండ్లుపెట్టేటందుకు ఇవి పోయినవారి కనిగుడ్లు తీసేసుకొనే అధికారం ప్రభుత్వానికి ఇచ్చే చట్టం చేయడం బాగుంటుందని ఆయన సూచించారు.

మరో కామన్వెల్తు సభ జరగాలి

గైట్‌స్కెల్ అభిప్రాయం

లండన్, సెప్టెంబరు 12

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరడానికి ముందు తుదిసారిగా మరోసారి కామన్వెల్తు ప్రధానుల సభ జరిగితే బావుంటుందని తానభిలషిస్తున్నట్లు బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు గైట్‌స్కెల్ నేడిక్కడ చెప్పారు

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ గౌరవార్థం నేటి రాత్రి పాకిస్తాన్ సమాజం వారిచ్చిన విందులో గైట్‌స్కెల్ పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. ఉమ్మడి మార్కెట్టులో తాను చేరడానికిబ్రిటన్ తెలియజేసిన కారణాలు కామన్వెల్తు ప్రధానులకు సంతృప్తి కరంగా లేవన్నారు

మూడవ ప్రణాళిక విజయం పొందితే నాల్గవ ప్రణాళిక

కోయంబత్తూరులో శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రసంగం

కోయంబత్తూర్, సెప్టెంబరు 12

ప్రజల సహకారాన్ని ప్రభుత్వం ఏ మేరకు సంపాదించగలుగుతుందనే దానిపై మూడవ ప్రణాళిక విజయం ఆధారపడి ఉందని, ఈ ప్రణాళిక విజయంపొందితే అప్పుడు నాల్గవ ప్రణాళిక గురించి ఆలోచించవచ్చునని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ రోటరీక్లబ్‌లో మాట్లాడుతూ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు

ఏటా మనం వేయికోట్ల విలువగల సామాగ్రులను దిగుమతి చేసుకుంటూ దాదాపు రు 600 కోట్ల విలువగల సామాగ్రులను ఎగుమతి చేస్తున్నాం. విదేశీ వ్యాపారంలో వస్తున్న రు. 400 కోట్ల లోటును భర్తీ చేయాలంటే మన ప్రణాళిక లక్ష్యాలను ఖచ్చితంగా నెరవేర్చాలి.

తమ జీవన ప్రమాణాలు పెరగాలంటే ప్రజలు ప్రణాళిక విజయం కోసం కృషిచేయాలి. అందుకు కొన్ని త్యాగాలు చెయ్యక తప్పదు.

ఏదైనప్పటికీ ప్రణాళిక విజయం, ప్రభుత్వం ఎంతవరకు ప్రజల సహకారం పొందగల్గుతుందనే విషయంపై ఆధారపడిఉంది. ఈ ప్రణాళికకు విజయం చేకూరితే అప్పుడు నాల్గవ ప్రణాళిక గురించి ఆలోచించవచ్చు."

కొత్త పన్నులను వ్యతిరేకించండి

కర్నాటక కమ్యూనిస్టు పార్టీ పిలుపు

బెంగుళూరు, సెప్టెంబరు 9

కర్నాటకరాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన పన్నులను తీవ్రంగా వ్యతిరేకించుతూ ఒక తీర్మానం చేశారు.

రాష్ట్రంలోని అన్నిపార్టీయూనిట్టులకు కొత్తపన్నుల సమస్యపై కరపత్రి ఆందోళన జరపవలసినదిగా కార్యవర్గం వారు ఆదేశం యిస్తూ సెప్టెంబరు 14 వ తేదీన రాష్ట్రమంతటా ప్రత్యేకించి పన్నుల వ్యతిరేక ప్రదర్శనలు జరపవలసినదిగా విజ్ఞప్తి చేశారు. కొత్తపన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించుకోనవలసినదిగా కోరుతూ రాష్ట్రముఖ్యమంత్రికి, ఒక ప్రతినిధివర్గంగా పోయి మెమొరాండం సమర్పించాలని కూడా నిర్ణయించుకున్నారు.

రౌడీలపాలిటి వీరభద్రుడు శ్రీ కాకర్ల వీరభద్రయ్య

కమ్యూనిస్టు సైనికుడుగా కర్తవ్యం పాలించిన వీరభద్రయ్యకు కమ్యూనిస్టు నేతల జోహార్లు

కూచిపూడి, సెప్టెంబరు 12



కమ్యూనిస్టుపార్టికి, దాని కార్యకర్తలకు లొబ్బంది కలిగినపోట రుక్షకుడుగా మెలగి, రౌడీలపాలిటి వీరభద్రుడుగా విలసిల్లిన అమరజీవి శ్రీ కాకర్ల వీరభద్రయ్యగారికి కమ్యూనిస్టు నేతలు వారి సంస్మరణసభలో తమ జోహారుల సమర్పించారు.

శ్రీ కాకర్ల వీరభద్రయ్య స్మారక సభ ఈనెల 9 వ తేదీ మధ్యాహ్నం కూచిపూడి సినిమాహాలులో జరిగింది. కుంభవర్షం కురిసినప్పటికి అన్యాంకి హరిజనులు బ్యాండుదళంతో పెద్దసంఖ్యలో, భట్లపెనుమర్రు గ్రామాలనుండి రామచంద్రరావుగారి నాయకత్వాన వచ్చారు. పెదపూడి, మొవ్వ, గూడపాడు గ్రామాల హరిజనులు గూడా వచ్చారు.

రాష్ట్రకమ్యూనిస్టునాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావు, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గుంటూరు బాసవయ్య, జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ సనకా బుచ్చికోటయ్య, శ్రీ చండ్ర రామలింగయ్యగార్లు స్మారక సభకు హాజరైనారు. కుంభవర్షంవల్ల సభ ఏర్పాట్లు దెబ్బతిన్నా, ఘనమైన మెయ్యి మంజరిపైగా ప్రజలు హాజరైనారు.

సభాధ్యక్షులు శ్రీ చండ్ర రాజలింగయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"శ్రీ వీరభద్రయ్యగారు దివిలాలూకాలో సేనాగక విజయవాడలోకూడా రౌడీలను అణిచివేయడానికి మనం పెట్టిన శాంతిని గీర్మించారు. కాజాలో మనం పెట్టి పార్టీని అభివృద్ధిపరచారు. కమిటీ ఆదేశం ప్రకారం కూచిపూడికెంటుకు ఆరనెలజుగా పనిచేశారు. వ్యవసాయ కార్మిక కూలికేర్లు అనులు కు కృషి చేశారు. కమిటీనిర్ణయించిన ఏ పనినైనా తు. చ. తప్పక ఆచరించేవారు. ఇంతే కాదు. భద్రయ్యగారిని ఎక్కడ మన పార్టీకి ఆర్థికభారము పడనిచ్చేవారు కాదు. గుండెజబ్బు చేసినపుడు సెలవు తీసుకోమన్నా తీసుకోక పార్టీ కార్యరంగంలోనే వున్నారు."

పిమ్మట శ్రీ గుంటూరు బాసవయ్య (ఎం. ఎల్. ఏ) గారు, శ్రీ వీరభద్రయ్య మంచితనాన్ని ఇలా వివరించారు.

"మా చిన్నతనంలో గ్రామాల సమస్యలున్నాయని, వస్తున్నమని వీరభద్రయ్య పట్టుబట్టారు. భట్లపెనుమర్రు వెళ్ళి సత్యానందంతో అక్కడి సమస్యలు పరిష్కరించాం. అక్కడి నుంచి అడ్డికింగా దాహము అవుతుందని చెప్పారు. మొవ్వ కార్యక్రమం

(మిగతా 4 వ పేజీలో)

శ్రీయర్రా రామయ్య గారి స్మారకసభ

వేంపూరు, సెప్టెంబరు 10

ఖమ్మంజిల్లా మధిర తాలూకా వేంపూరు శివారు లంకపాలెం గ్రామంలో ఈనెల 6 వ తేదీన జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యర్రా రామయ్యగారి స్మారకసభ జరుపబడింది. వారు గతనెల 24 వ తేదీన రక్తపుపోటువల్ల హఠాత్తుగా మరణించినది పాఠకులకు తెలిసిన విషయమే

సభకు 1500మంది ప్రజలువచ్చారు. శ్రీ మోరంపూడి సుబ్బయ్యగారు అధ్యక్షతవహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వట్టికోండ నాగేశ్వరరావుగారు ప్రధానంగా అమరజీవి శ్రీ యర్రా రామయ్యగారి సంతానం అయిన అయిదుగురుఆడపిల్లలను, ఇద్దరు మగపిల్లలను సభికులకు పరిచయం చేశారు. శ్రీ రామయ్యగారితో తమకు 22 సంవత్సరాల నుండి పరిచయం ఉందని, ప్రజలలో వారికి మిక్కిలి విశ్వాసం, వారి సమస్యల యెడ మిక్కిలి పట్టుదల ఉండేవన్నారు.

తిర్నావ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యుడు శ్రీ జోడేపూడి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ అమరజీవి రామయ్యగారి మరణంవల్ల జిల్లా కమ్యూనిస్టుపార్టి గత పదిసంవత్సరాలలో యెన్నడూ లేనంతగా దెబ్బతిన్నదని చెప్పారు.

వారు సమావేశంలోవుంటే ప్రతి విషయాన్ని వారికి అర్థమయ్యేవరకూ చాలా నిమ్మళ్ళగానూ, నూటిగానూ సమావేశంముందు పెడుతూండేవారన్నారు.

వారి ఆశయాల్ని సాధించడానికై వారు లేనిలోటును భర్తీ చేయడానికి జిల్లాపార్టీ శాయశక్తులా కృషి చేస్తూ, గ్రామ పార్టీకి అవసరమైన సహాయాన్ని అందజేస్తామని జిల్లాపార్టీ తరఫున మాటనిచ్చారు.

జిల్లా వ్యవసాయ కూలీసంఘం నాయకులు శ్రీ మహమ్మద్ రజబలీగారు మాట్లాడుతూ, రైతులపై మోపబడిన భారాన్ని మోపుతూ ప్రభుత్వం తెచ్చిన అవసరపుకస్టు ఇట్టాన్ని ప్రతిఘటించవలసిన యీ సమయంలో శ్రీ రామయ్య తిన్నదని చెప్పారు.

జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ వెళ్ళచెన్నారెడ్డిగారు మాట్లాడుతూ అపరజీవి యర్రా రామయ్యగారు వేంపూరు ప్రాంతంలో నే గాకుండా, పాల్వంచ తాలూకా లోగల నాచారం, శీగంపురం, ఆవనిగూడెం, మొద్దులగూడెం గ్రామాలలో వచ్చే భూతాంగ సమస్యలూ, పంచాయతీపరిష్కారాలలో శ్రీ రామయ్యగారి పాత్రను పర్ణిస్తూ, వారి లేమందువల్ల యీ ప్రాంతం వలెనే తమ ప్రాంతంకూడా యెలా నష్టపడింది వివరించారు. వారు వదలిపోయిన కర్తవ్యాన్ని నెరవేర్చటానికి పాల్వంచ తాలూకా కమిటీతరపున శపథంచేశారు.

తరువాతి వేంపూరు ప్రాంతీయుల్లో పంపు అధ్యక్షులైన శ్రీ మోరంపూడి సూర్యనారాయణగారు మాట్లాడుతూ ప్రతి కార్యంలోను రామయ్యగారి చాకచక్యం, పట్టుదల తెలుసుకోదగ్గవి కాలని చెప్పారు.

తరువాత వారిసోదరులు శ్రీ మోరంపూడి వెంకయ్య, రంగారావుగార్లు కూడా వారి ఆశయాల్ని సాధిస్తామని శపథంచేశారు.

తరువాత శ్రీ నాగేశ్వరరావుగారు 'స్మారక చిహ్న నిర్మాణం కొరకు జరిగిన కృషిని వివరించి దాతలు ఇచ్చిన విరాళాలు సభికులకు తెలియజేశారు. వెంటనే సభికులు రు. 187 లు రొక్కంగానూ, రు. 231/- లు వాగ్దానాలుగాను వచ్చాయి. ఇంతవరకు సుమారు రు. 1600 లు వసూళ్లు వాగ్దానాలు వచ్చాయి.

ఊరన్యాపాల అనంతరం లింగపాలెం బుర్రకథకళాకారులు 'రామయ్య బాబు చరిత్ర' (జీవితచరిత్ర రామాలు జయ్యగారు రచించినది) చెప్పారు. అనంతరం నాచారం భాస్కర్ జట్టువారు అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పారు. సభకు వచ్చిన ప్రజలు చివరవరకు శ్రద్ధగా విన్నారు.

సంతాప ప్రకటనలు

కూచిపూడి, సెప్టెంబరు 8

దివి తాలూకా కూచిపూడిగ్రామ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కాకర్ల వీరభద్రయ్యగారి మరణానికి నివాళులు పల్లి గ్రామ కమ్యూనిస్టు కమిటీవారు తమ గాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. మట్టిమాలపల్లిలో 125మందివల్లబాక్సీలు ధరించి మౌనంగా ఊరేగింపు జరిపారు. ఊరేగింపు తిరవంతరం జరిగిన సమావేశంలో వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

* * *

తాడేపల్లి ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం శ్రీ టి. గాలయేలుగారి అధ్యక్షతనజరిగింది. శ్రీ టి. సీతారామస్వామిగారు ఈయూనియన్ అభివృద్ధికి విశేషమైన కృషిచేసి ఆగస్టు 21 వ తేదీని గుండెజబ్బులో అకాల మరణం చెందినందుకు గాఢ సంతాపాన్ని, వారిపట్టుంచానికిసానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు.

విజయనగరం టైలర్సుయూనియన్ వార్షికోత్సవం

విజయనగరం, సెప్టెంబరు 8

విజయనగరం టైలర్సు యూనియన్ వార్షికోత్సవం వాణిజ్యమండలి కార్యాలయంలో శ్రీ అప్పసాని అప్పన్నదొర (మున్సిపల్ వైస్ చైర్మెన్) గారి అధ్యక్షతను ఈ నెల 5 న జరిగింది. సభలో స్థానిక శాసన సభ్యులు శ్రీ బి. శ్రీరామమూర్తిగారు, శ్రీ బి. రామశింగు (బొబ్బిలికోట్టు మెంబరు) గార్లు టైలర్సును ఎదుర్కొంటున్న సమస్యలపైన మాట్లాడారు.

అనంతరం శ్రీ కె. బి. రమణగారి అధ్యక్షతను సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ రామిరెడ్డి సూర్యనారాయణ గారి కార్యదర్శి నివేదిక ఆమోదం తర్వాతి నూతన సంవత్సరానికి 21 మంది సభ్యులతో ఒక కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. (వి.వి.)

స్థానిక సంస్థల అకౌంటెంట్స్ టెస్టు పరీక్షా ఫలితాలు

విజయనగరం, సెప్టెంబరు 8

ఆంధ్రప్రదేశ్ స్థానికసంస్థల అకౌంటెంట్సుటెస్ట్ పరీక్షలు 1962 మే నెల 17-18 తేదీలలో జరిగినవి. నాలుగు మాసములు కావస్తున్నను ఇంతవరకు పరీక్షఫలితాలు ప్రకటించలేదు. ఆ తరువాత జరిగిన సర్వీస్‌కమిషన్ పరీక్ష ఫలితాలు ప్రకటించడం జరిగిందిగాని పై ఫలితాలుమాత్రం ఇంతవరకు ప్రకటించకపోవడం శోచనీయం.

కాగా వచ్చే అక్టోబరు నెలలో జరుగవలసిన పరీక్షలకు అప్లికేషన్ ఫీజులతోసహా 20-9-62 తేదీలోగా దాఖలుచేయాలని పత్రికలలో ప్రభుత్వమువారు ప్రకటించినారు. గత పరీక్షల ఫలితాలు ఇంతవరకు ప్రకటించకుండా రెండవసారి పరీక్షలకు తేదీని నిర్ణయించినందువలన మొదటిపరీక్షలో తప్పిన విద్యార్థులు వెళుటకు ఏ విధమైన అవకాశంలేక పోతున్నది. మే నెలలో జరిగిన పరీక్షా ఫలితాలు వెంటనే ప్రకటించాలని ఆ విద్యార్థులు కోరుతున్నారు. అలా ప్రకటించడమే గాక కొంతి వ్యవధిని పొడిగించాలని కూడా వారు కోరుతున్నారు. (వి. వి)

కోయంబత్తూరు దొంగనోట్ల కేసులోని ముద్దాయిలు నేరం చేశారని ముద్దాయి హైకోర్టు ధృవపరచింది. అయితే తీర్పులో కొంతిమందికి జైలుశిక్షను మాత్రం తగ్గించింది.

ప్రథమ శ్రేణివి - ప్యారీస్ ఎరువులు
అధికోత్పత్తికి, అధిక లాభమునకు
ప్యారీస్ ఎరువులనే వాడండి!

Parry's

గుణము నిచ్చుటకు,
గ్యారంటీ కొరకు
మా డైమండ్ ఎరువులు
ఆంధ్రప్రదేశమంతటా నున్న
మా డీలర్లవద్ద లభ్యమగును

రాజీపేట, తాడేపల్లి గుంటూరుజిల్లాలలో నున్న మా ఫ్యాక్టరీలలో 60 సంవత్సరాలనుండి సంపాదించిన అనుభవమును ఆధారముగా అన్ని రకముల భూములలో వివిధ పంటలు పండించుటకై మొక్కయొక్క పోషక పదార్థములపై విస్తృత పరిశోధనలు జరిపి యున్న మా నిపుణులచే ఈ క్రింది ఎరువులు తయారు చేయ బడుచున్నవి.

అన్నిరకాల పంటలకు:
సూపర్ ఫాస్ఫేట్ 16/18%
బోన్‌సూపర్ N 2% మరియు
P 16% ఎరువుల మిశ్రమము
మరియు
అమోనియం ఫాస్ఫేట్.

భారతదేశంలో మొదటిదటగా సూపర్ ఫాస్ఫేట్ ఎరువును ప్రవేశపెట్టినది మేమే. తత్ఫలితంగా అధికోత్పత్తిని సాధించుటలో ధన్యత్వములయ్యాం. కోస్తా ఆంధ్రలో మొదటగా తాడేపల్లిపద్ద సూపర్ ఫాస్ఫేట్ ఫ్యాక్టరీని నిర్మించినకీర్తి మేమే

ఎన్నూరువద్ద మాచే నిర్మింపబడుచున్న నూతన ఎరువుల ఫ్యాక్టరీ అందరు అత్యంత అవసరమని వాంఛించుచున్న అమోనియం ఫాస్ఫేటు కొరకే. త్వరలోనే మా ఎరువును సప్లయి చేయనున్నాము.

మా ఉద్యోగులు వ్యవసాయంలో తమకున్న అనుభవంతోపాటు మా ప్రాంతీయ ప్రతినిధులతో కలిసి, ప్రతి జిల్లా నిర్వహించుచూ, ఎరువుల వాడకాన్ని, పంటల రకములలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిశీలించెదరు. మీ సమస్యల పరిష్కారానికి సహాయం చేయగలరు. మా ప్రాంతీయ ప్రతినిధుల వద్దగాని మీ సమస్యలను మీ పంటచేలవద్దకు వచ్చి పరిష్కరించగలరు. అన్ని వ్యవసాయపరిశోధనా కేంద్రాలతో సంబంధం ఉంచుకోవడమే గాక ప్రత్యేకంగా రైతుల సమావేశాలు జరిపి, మీరు మేము ఎదుర్కొంటున్న సమస్యల చర్చించి, ఎప్పటికప్పుడు తాజా సమాచారములు తెలుపుచుంటాము

మా ప్రతినిధులందరూ అన్నిరకాల ఎరువులయొక్క ఉపయోగములవల్ల లాభములేమిటో తెలిసినవారే గాక, పంటలను రక్షించుటలో నవీన పద్ధతులు నైతం తెలిసిన నిపుణులు. మీ సమయంలో మీరు కోరినా మీకు మిమ్ము కన్సల్టుకోవడానికి సిద్ధం. మీ మాములుకంటే అవసరమైతే కాంట్రిబ్యు చేసుకొని మా పరిశోధనాలయములో వాటిని పరీక్షించి మీకు సూచనలు తెలియచేయుదుము.

అనేక రకాల కీటకములు వ్యాధుల నిర్మూలనమునకై గుడాము నిచ్చు ఇన్‌సెక్టిసైడ్స్ మరియు ఫంగిసైడ్స్ మేము తయారుచేయుచున్నాము.

ఏ వివరములు కావలయునన్నా మీ ప్రాంతములో నున్న మా ప్రతినిధిని కన్సల్టుకొంటి, లేదా నేరుగా మాకు వ్రాయండి.

ది ఈస్ట్ ఇండియా డిసిలరీస్ & షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్
పోస్టుబాక్సు 12. మద్రాస్-1

ది ఈస్ట్ ఇండియా డిసిలరీస్ & షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్
పోస్టుబాక్సు 45. గుంటూరు-4



స్పిల్ వేవద్ద సబ్‌కలెక్టర్‌తో వరద విషయం చర్చించుతూ, వరదను నిరోధించటానికి అనుమతిని కోరుతున్న విజయవాడ శాసన సభ్యుడు శ్రీ తమ్మిన పోతరాజుగారు శ్రీ చలపాని వెంకటరత్నం (మునిసిపల్ కౌన్సిలర్) గారినికూడ చూడవచ్చు.

సర్వీస్ కమిషన్ భాషా పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబరు 1

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు 1962 జూన్ - ఆగస్టులో జరిపిన 'సెండ్ క్లాస్ లాంగ్వేజ్ టెస్టు పార్టు ఎ' వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష పార్టులు బి. సి. డి. లలో ఈ క్రింది నంబర్లు గల అభ్యర్థులు కృతార్థులైనారు:

13474 12187 12764 13473
13371 13073 13974 12164 12166
12167 12168 12169 12172
12174 12173 12177 12178 12181
1218 12185 12187-ఎ 13362
12363 12364 12366 12368
12372 12369 12534 12535
12553 12563 12716 12718
12927 నుండి 12933 13401
13403 13418 13419 13420
13423 13425 13426 13428
13440 13442 13448 13449
13451 13456 13466-ఎ 13468
13459 13660 13660-ఎ 12660-బి
13661-ఎ 13920 13923 13924
13926 13927 13929 13930
13932 13933 13935 13949
13951 13952-ఎ 13954 13956
13957 13960 13967 14146
14245 14243 14568 14568-ఎ
14519 14619 14623 14627
14630 14631 12001 12002 12004
12004-ఎ 12006 12009 12012-ఎ
12013 12013-ఎ 12014 12015
12018 12020 12024 12026ఎ
12027 12029 12031 12032 12033
12035 12036 12037 12038
12040 12041 12046 12051
12056 12059 12061
12062 నుండి 12065 12071 12073
12076 12081 12082 12087
12089 12090-ఎ 12094 12102
12103 12104 12105 12107
12109 12112 12114
12122 12123 12124 12125
12127 12129 12131 12132-ఎ
12135 12138 12139 12143
12155 నుండి 12157 12159
12160 12162 12228
12237 12238 12239 12244
12245 12246 12247 12248
12249 12254 12257 12260
12261 12263 12265 12266
12269 12270 12271 12272
12273 12278 ఎ 12277 12278
12286 12288 12295 12296
12297 12299 12303 12314
12321 12327 12335 12337
12340 12341 12343 12349-ఎ
12351 12357 12361 12407
12414 12417 12420 12421
12423 12426 12428 12429
12431 12434 12436 12439
12441 12442 12443
12444 12449 12451
12454 12456 12459 12461
12465 నుండి 12469 12472 12474
12476 12477 12478 12485
12486 12488 12489 12490
12492 12493 12497 12500
12502 నుండి 12505 12503 12511
12512 12512-A 12514 12516
నుండి 12518 12523 12589 12597
12599 నుండి 12601 12603 12608
12612 12618 12622 12623
12624 12632 12633 12637
12640 నుండి 12643 12645 12646
12650 12652 12657-ఎ 12660
12662 12665 నుండి 12667 12673
12675 12683 12687 12689 12691
నుండి 12693 12695 12703 12704
12706 12707 12712 12715 12758
12759 12761 12762 12765 12766
12769 12771 12774 12776
12778 12779 12781 12782
12787 12793 12794 12798 12799
12800 12802 12803 12809
12810 12812 12813 12814-ఎ
12815 12823 12826 12827
12835 12835-ఎ 12836 12839
12841 12842 12843 12848
12850 12851 12852 12853
12854 12857 12858 12859
12863 12864 12867 12870
12871 12873 12874 11879
12880 12881 12884 12890
12895 12896 12897 12898
12899 12900 12901 12904
12909 12912 12915 12916
12921 13060 13061-A 13063
13065 13066 13067 13072
13077 13078-ఎ 13081 13083
13088 13094 13095 16096
13097 13103 13105 13106
13107 13111 13115 13116
13118 13122 13123 13127
13128 13129 13131 13133
13134 13135 13136 13137
13138 13142 13143 13144
13146-ఎ 13147 13148 13150
13154 13157 13158 13160
13161 13165-ఎ 13170 13174
13176 13177 13180 13181
13183 13186 13187 13187-A
13188 13191 13193 13195
13196 13198 13201 13202
13202-ఎ 13207 13210 13212
13216 13220 13221 13222
13223 13224 13225 13227
13230 13233 13240 13242
13246 13247 13248 13250
13251-ఎ 13253 13253-ఎ 13254
13255 13256 13257 13260
13264 13265 13266 13272
13282 13284 13285 13313
13319 13322 13326 13327
13328 13329 13331 13346
13248 13353 13353-ఎ 13354
13355 13357 13357-ఎ 13358-ఎ
13359 13359-ఎ 13360-ఎ 13363
13364 13365 13373 13377
13380 13386 13387 13390
13391 13392 13551-ఎ 13570
13574 13578ఎ, 13579 13580
13583 13584 13585 13585ఎ
13587-ఎ 13589 13589-ఎ
13590-ఎ 13591 13591-ఎ
